అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 29 నవంబర్ 2022 పేజీలు : 04

అనంతపురంలో ఉద్రిక్తత

అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో సోమవారం వైసీపీ, టీడీపీ ర్యాలీలు, నిరసన కార్యక్రమాలతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు సమయస్ఫూర్తిగా వ్యవహరించి వైసీపీ, టీడీపీల మధ్య గొడవలు జరగకుండా నివారించారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డిని ముట్టడించాలని ర్యాలీగా వెళ్లారు. ఈ ర్యాలీని మార్గ మధ్యలోనే పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాకేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్.రాజు, తెలుగు యువత నాయకులు శ్రీరామ్ తదితరులను పోలీసులు అరెస్టు చేసి త్రీ టౌన్‌కు తరలించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటి వద్ద నుంచి వైసీపీ శ్రేణులుర్యాలీ నిర్వహించి పరిటాల కుటుంబం, టిడిపి రాష్ట్ర నాయకులు డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీని కలిసి మా ఇంటిని ముట్టడించేందుకు వచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని వైసీపీ నాయకులు కోరారు. ఎస్పీని కలిసిన వారిలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, వైసీపీ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి తదతరులు ఉన్నారు. ఇదిలా ఉండగా టీడీపీ జిల్లా నేతలు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, పయ్యావుల కేశవ్ తదతర జిల్లానేతలు ఎస్పీ పక్కీరప్పను కలిసి టీడీపీ అగ్రనేతలు నారా చంద్రబాబు,లోకేష్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తోపుదుర్తిబ్రదర్స్‌పై చర్యలు తీసుకోవాలని, ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం గమనార్హం.

హత్య రాజకీయాలను మరోసారి చేయాలని చూస్తున్నారు

- ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరులపై విరుచుకు పడ్డ టీడీపీ నేతలు -మొత్తం ఘటనలపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు

ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నేతలు

అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలో వైసీపీ నేతలు హత్య రాజకీయాలు చేయాలని చూస్తున్నారని, దీనిని తెలుగుదేశం పార్టీ సహించేది లేదని జిల్లా టీడీపీ నేతలు హెచ్చరించారు. జాకీ పరిశ్రమ తరలిపోయిన నేపథ్యంలోరాప్తాడు నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై టీడీపీ నేతలు జిల్లాఎస్పీ పక్కీరప్పకి సోమవారం ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రులు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్‌చౌదరి,పార్థసారధి, ఈరన్న, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి పలు నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బెదిరింపుల వలనే జాకీ పోయిందని మేము విమర్శిస్తే.. దీనిపై ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డితోపాటు ఆయన సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి స్తాయి మరచి చంద్రబాబు, రామకృష్ణ, సోము వీర్రాజు, పాటు పరిటాల కుటుంబంపై వ్యక్తిగత ధూషణలకు పాల్పడ్డారని తెలియజేశారు. చెప్పలేని భాషలో అసభ్య పదజాలంతో దూషించారని, ఇది కూడా మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారమైందన్నారు. అలాగే గంటాపురం జగ్గుఅరెస్టుపై పోలీసులు వ్యవహరించిన తీరు, వైసీపీ నాయకుల దాడుల గురించి ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. మొద్దుశీనును జైల్లో చంపించింది ప్రకాష్‌రెడ్డి సోదరులేనా.. మాజీ మంత్రి పరిటాల సునీత జిల్లా ఎస్పీని కలిసిన అనంతరం మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ.. చంద్రబాబు లాంటి పెద్ద వ్యక్తులను ఇష్టానుసారం దూషిస్తే వారిపై నామ మాత్రపు కేసులు పెట్టారని, అదే మా వాళ్లు అన్న మాటలకు 307 కేసులు పెట్టారని ఆగ్రహంవ్యక్తం చేశారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు చంద్రబాబునాయుడు, నారా లోకేష్ లాంటి నాయకులనే టార్గెట్ చేస్తామంటూ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరులు అంటున్నారంటే వారి మనస్తత్వం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని కాలవ శ్రీనివాసులు అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రత్యర్థులను భయపెట్టి దాడులు చేసి రాజకీయాలు చేయాలని చూస్తుంటే.. దీనికి వైసీపీ నేతలు మద్దతు తెలుపుతారా అంటూ ప్రశ్నించారు. రాజకీయ నాయకులంటే అసహ్యం కల్గే విధంగా చందు లాంటి వారు వ్యవహరిస్తున్నారన్నారు. రేపు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడుమీరు స్వేచ్ఛగా తిరగగలరా అని ప్రశ్నించారు.

మేము అధికారంలోకి వచ్చాక పోలీస్ వ్యయస్థ మీద విచారణకు కమిషన్ వేస్తాం :ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ నారా లోకేష్‌ను చంపుతామంటూ ప్రత్యక్షంగా చెబుతున్నా.. పోలీసులు కేసులు నమోదు చేయడం లేదని కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ అనే పదానికి ఈ ప్రభుత్వంలో అర్థం మార్చేశారని, పోలీసు అధికారులు, సలహాదారుల కాల్స్ లిస్ట్ తీస్తే అసలు రంగు బయటపడుతుందన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీస్ వ్యవస్థ మీద ఒక కమిషన్ వేస్తామన్నారు. ఈ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు.

వారిపై బెయిలబుల్ కేసులు. మాకు నాన్ బెయిలబుల్‌కేసులా..? మాజీ మంత్రి పల్లె

రాజకీయాల్లో ఒకరినొకరు విమర్శించుకోవడం సహజంగాఉంటుందని, కానీ ఇళ్లలో ఉన్న మహిళల మీద కూడా విమర్శలు చేసే స్థాయికి వైసీపీ నేతలు వెళ్లారని మాజీ మ ంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ చందు మాట్లాడిన మాటలేఅన్నారు. ఇప్పటికైన సీఎం జగన్ వీటిపై స్పందించి, నాని, వంశీ, చందు లాంటి వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు.

సీఎం జగన్ ఫ్యాక్షనిస్టులా పాలన సాగిస్తున్నారు.. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

గతంలో ఎంతోమంది ముఖ్యమంత్రులను చూశాం కానీ.. ఇలా కక్ష సాధింపులకు పాల్పడే సీఎం జగన్‌ను చూస్తున్నామని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి అన్నారు. ఎవరైనా బహిరంగ సభల్లో మాల్దాఇనా వారిపై అక్రమ కేసులు పెట్టారని గుర్తు చేశారు. మరి ఇప్పుడు తోపుదుర్తి బ్రదర్స్ మాట్లాడిన మాటలపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. చంద్రబాబు ఆ రోజు ప్రతికారచర్యలు ప్రోత్సహించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదన్నారు. ప్రతిపక్షాలను అడుగడుగునా అడ్డుకుంటూ రాజ్యాంగాన్నే కాల రాస్తున్నారన్నారు.

ఎమ్మెల్యే ఇంటి వద్ద నుంచి ఎస్పీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

- తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి కలిసి అడుగులేసిన పార్టీ శ్రేణులు
- మమ్మల్ని వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టాలని చూస్తున్న పరిటాల సునీత, శ్రీరామ్ తదితరులపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసిన పైలా నరసింహయ్య, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి

ర్యాలీగా వస్తున్న వైకాపా నేతలు, కార్యకర్తలు

ఎస్పీ పక్కీరప్పకు విన్నవిస్తున్న జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, తోపుదుర్తి చందు

అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

వచ్చే ఎన్నికల్లో ఓటమిని తప్పించుకు నందుకు తోపుదుర్తి కుటుంబంపై అభాం డాలు వేస్తున్న పరిటాల డౌన్‌డౌన్.. టిడిపి గూండాల్లా ఖబడ్దార్ అంటూ వైఈసపీ శ్రేణులు అనంతపురంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామంటూ టీడీపీ నాయకులు ప్రకటించడంతో సమాచారం అందుకున్న వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. వైసీపీ సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబునాయుడు సలహాతో పరిటాల సునీత, శ్రీరామ్ ప్రోద్బలంతో టిడిపి గూండాలు మా ఇంటిపై దాడికి వచ్చారని పోలీసులు సకాలంలో స్పందించి అడ్డుకున్నారని తోపుదుర్తి చందు ఎస్పీకి వివరించారు. వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తోపుదుర్తి చందు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో రాప్తాడులో గెలవలేమని తెలిసే పరిటాల సునీత,పరిటాల శ్రీరామ్ తదితరులు కలిసి నిత్యంప్రజాసేవ చేస్తున్న మా సోదరుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మా కుటుంబ సభ్యులపై దుష్ప్రచారాలు, అసత్యప్రచారాలు చేస్తూ వ్యక్తిత్వహరించే చర్యలకు పాల్పడుతున్నారన్నారు. మీకు మీడియా ఉందని ఇష్టం వచ్చినట్లు మామీద అబాండాలు వేస్తూ కథనాలు రాయిస్తుంటే మాకెంత బాధ ఉంటాది. గెలిచినప్పటి నుంచి ప్రజాసేవచేస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపైన, మా కుటుంబ సభ్యులపైన లేనిపోని ఆరోపణలు చేస్తూ కథనాలు రాయిస్తే బాధకాదా..? మీ ప్రభుత్వంలో ఏర్పాటు కావాల్సిన ఫేజ్ కంపెనీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దాన్ని మీద రుద్దుతారా..? ప్రజలకు సేవ చేసుకుంటున్న ఎమ్మెల్యే అన్యాయంగా, దుర్మార్గంగా ఇలాంటికథనాలు రాయిస్తున్నారన్నారు. మా అమ్మ, నాన్న, ఇతర కుటుంబ సభ్యులను మనోవేదనకు గురి చేసే విధంగా కథనాలు రియిస్తారా.... ఇదేనా భవిష్యత్ తరాలకు నేర్పించేది. వయసులో పెద్దోడిని చంద్రబాబుకు గౌరవిస్తాం. అపద్దాలు చెబుతూ దాన్ని నిజం అని నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. హైదరాబాద్ నవాబుల నగరం అనేది అందరికీ తెలుసు. అయినాచంద్రబాబు తానే నిర్మించానని చెబుతూ నమ్మించాలని చూస్తున్నారన్నారు. హైదరాబాద్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఐటి పార్కుకు శంకుస్థాపన చేసింది నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి. చంద్రబాబు చేయని వాటిని కూడాచేసినట్లు ఓ వర్గం మీడియాను అడ్డుపెట్టుకుని దు ష్ప్రచారం చేస్తున్నారన్నారు. వయస్సులో పెద్దవడు ఇలా అపద్దాలు చెబితే ఎలా..? న్యాయబద్ధంగా ఉంటూ ఆదర్శంగా ఉండాల్సిన పెద్ద మనిషి వ్యక్తిత్వాన్ని హరించేలా జగన్‌మోహన్‌రెడ్డి మొదలు ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతున్నారు. గాలి నా కొడుకు అని మాట్లాడతారా..? చంద్రబాబు గురించి తాను మాట్లాడితే మీకు బాధ కలిగిందా..? మరి జగన్‌మోహన్‌రెడ్డి గురించి పశుభాష మాట్లాడితే మాకెంత బాధ ఉంటాది. భవిష్యత్తు తరాలకు నేర్పించేది ఇదేనా..? ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే క్రమంలో మేం సమిధలయ్యేందుకు కూడా సిద్ధం. ఆ రోజు ప్రాణాలను ఫణంగా పెట్టి పరిటాల రవీంద్ర దౌర్జన్యాల మీద ఉద్యమించాం. ఈ రోజు కూడా ఇలాంటి దుర్మార్గులను ఎదుర్కొనేఉదకు మా ప్రాణాలు వీడేందుకు కూడా సిద్ధం. మా జెండా.. అజెండా వైఎస్ఆర్ మాత్రమే.. వైసీపీ ఏ రోజు కూడా ఫ్యాక్షన్‌ను ఎంకరేజ్ చేయలేదన్నారు. 30 ఏళ్లుగా రాప్తాడు ప్రాంతం తీవ్ర అన్యాయానికి గురైంది. అనేక మంది హత్యలకు గురయ్యారు. రెండు కుటుంబాల మధ్య ఉన్న ఫ్యాక్షన్‌ను రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నాయి. వాటన్నింటినీ అధిగమించి ఈ రోజు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సస్యశ్యామలంగా పంటలు పండించుకుంటు న్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వంపైనా, ఎమ్మెల్యేపైనా ఉన్మాదంగా రాతలు రాయడం భావ్యమా.. అని వైకాపా నేతలు ప్రశ్నించారు.

ఆ ఇన్‌చార్జ్ డీఈఓ మొదటి నుంచి వివాదాస్పదమే...!

- కలెక్టరు, ఉన్నతాధికారులు మందలించినా మార్పు శూన్యం - ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పలు ఉపాధ్యాయ సంఘాలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

క్రమశిక్షణగా మెలిగి క్రింద స్థాయి ఉద్యోగులను కూడా క్రమశిక్షణలో పెట్టాల్సిన బాధ్యత ఆ అధికారిణిపై వుంది. కానీ ఆ అధికారిణి క్రమశిక్షణ తప్పి క్రమశిక్షణలో ఉన్న ఉద్యోగులను అనవసరంగా వివిధ రకాలుగా వేధింపులకు గురి చేస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన తీరును మార్చుకోవాలని జిల్లా కలెక్టరు, విద్యాశాఖ ఉన్నతాధి కారులు పలు మార్లు మందలించినప్పటికీ ఆమెలో ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ధర్మవరం డిప్యూటీ డీఈఓగా పనిచేస్తున్న మహిళా అధికారి గత కొన్ని నెలలుగా శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ డీఈఓగా కూడా పనిచేస్తోంది. ఈమె మొదట్లో కొన్ని రోజులు అనంతపురం డీవైఈఓగా కూడా పనిచేసింది. అప్పుడు ఫైల్స్ మొత్తం ధర్మవరం డీవైఈవో ఆఫీసుకే తీసుకురావాలని క్రింద స్థాయి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిసింది. అలాగే ఆమె ఓ ఏడిని వెంట పెట్టుకొని నల్లచెరువు జెడ్పీహెచ్ఎస్‌కి వెళ్ళి యండిఎం విషయంలో హెచ్ఎం, టీచర్లు, సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించి అందరికి మెమోలు జారీ చేసింది. దీంతో ఆ టీచర్లు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలిసి శ్రీ సత్యసాయి జిల్లా డీఈవో ఆఫీసుకు వచ్చి అక్కడ ఉన్న ఆ ఏడిని నిలదీసి నిరసన తెలిపి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో కలెక్టర్ ఇన్‌చార్జ్ డీఈవో, ఆ ఏడిని పిలి పించి మీ తీరును మార్చుకోవాలని గట్టిగా మంద లించారు. అలాగే పరిగి జెడ్పీహెచ్ఎస్‌లో యండిఎం విషయంలో ఇన్‌చార్జ్ డీఈవో టీచర్లు, సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించి ఐదు మందికి మెమోలు జారీ చేసింది. అలాగే శ్రీ సత్యసాయి జిల్లా సమగ్రశిక్షలో పది పోస్టులు ఖాళీగా ఉంటే అందులో ప్లానింగ్ కోఆర్డినేటర్ పోస్టు మినహా మిగిలిన 9 పోస్టులకు మాత్రమే ఈనెల 5న ఇన్‌చార్జ్ డీఈవోనే ఏపీసీ సంతకం కూడా చేసి నోటిఫికేషన్ జారీ చేయడం కూడా వివాదాస్పదంగా మారింది. ఇది వరకు ఆ పోస్టులో పని చేసి తాజాగా రిప్యా ట్రేషన్ అయిన ఓ హెచ్ఎం కోసమే ఆ పోస్టును నోటిపికేషన్‌లో చూపించ లేదని, నిబంధనలకు విరుద్ధంగా ఆ హెచ్ఎంతో ఆ పోస్టును భర్తీ చేసుకోవడానికి రాష్ట్ర విద్యాశాఖ-సమగ్రశిక్ష ఉన్నతాధికారులకు ర్యాటిఫికేషన్ కూడా రాసినట్లు తెలిసింది. అంతే కాకుండా గత వారంలో జరిగిన మనబడి నాడు-నేడు వీసీకి సంబంధించిన వివరాలను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్‌కి ఇన్‌చార్జ్ డీఈవో అందజేయక పోవడంతో ఆమెపై కలెక్టర్ రాష్ట్ర విద్యాశాఖ-సమగ్రశిక్ష ఉన్నతాధికారులకు మౌఖికంగా ఫిర్యాదు చేశారు. అతి త్వరలోనే కొత్త డీఈవోను నియామిస్తామని ఉన్నతాధికారులు కలెక్టర్‌కి సర్దిచెప్పడం జరిగింది. అంతే కాకుండా ధర్మవరం డీవైఈవో సిసిగా అక్కడే పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్‌ని కాదని...ధర్మవరం జీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న క్లర్కుని ఎలాంటి ఉత్తర్వులు లేకుండా ఆ అధికారిణి తన సిసిగా పెట్టుకొని తనిఖీలకు, విచారణలకు, కార్యక్రమాలకు కూడా తీసుకెళ్ళడం పలు విమర్శలకు దారి తీస్తుంది. అంతే కాకుండా నీతి, నీజాయితీగా సర్వీసులో ఎలాంటి మచ్చ లేకుండా పనిచేస్తున్న సమగ్రశిక్ష సిఎంవోని అనవసరంగా వేధింపులకు గురి చేస్తుంది. దీంతో ఆయన వేధింపులు తాళలేక ఇన్‌ఛార్జ్ డీఈవోపై ఈనెల 18న ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. తనపైనే ఫిర్యాదు చేశారనే కారణంతో అతన్ని సస్పెండ్ లేదా రిప్యాట్రేషన్ చేయడానికి కలెక్టర్‌కు ఫైల్ పంపించింది. షోకాజ్ నోటీసు కూడా జారీ చేసింది. అలాగే కనగానపల్లి ఎంఈవో వ్యక్తిగత కారణాల వలన లీవ్ కోసం దరఖాస్తు చేసుకుంటే....లీవ్ మంజూరు చేయకుండా పైగా షోకాజ్ నోటీసు జారీ చేసింది. అలాగే హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని మేళాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎల్.ఎన్. ఆదినారాయణ ప్రతి రోజూ డ్యూటీకి వస్తున్నప్పటికీ గుండు, మీసాలు లేవన్న కారణంగా ఫేషియల్ అటెండెన్స్ యాప్‌లో హాజరు నమోదు కాకపోవడంతో అతన్ని ఇన్‌చార్జ్ డీఈవో గత వారంలో సస్పెండ్ చేయడం జరిగింది. అలాగే శ్రీ సత్యసాయి జిల్లా డీఈవో ఆఫీస్ సిబ్బందిని కూడా అనవసరంగా పలు రకాలుగా ఇబ్బందులకు చేస్తుండటంతో ఉద్యోగులు అంతా కలిసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఏదైనా సమస్య మీద ఇన్‌చార్జ్ డీఈవోకు ఫోన్ చేసినా లిప్ట్ చేయదని, కనీసం నేరుగా కలిసి సమస్య చెప్పుకుందామని ఎంతో దూరం నుంచి ఆఫీసుకు వస్తే అందుబాటులో ఉండరని పలువురు ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు ,ఉపా ధ్యాయ సంఘాలు, డీఈవో ఆఫీస్ ఉద్యోగులు ఆరోపిస్తు న్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే వున్నాయి. కనీసం ఇప్పటికైనా రాష్ట్ర విద్యాశాఖ-సమగ్రశిక్ష ఉన్నతాధి కారులు స్పందించి ఆ ఇన్‌ఛార్జ్ డీఈవోపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అయితే దీనిపై రాష్ట్ర విద్యాశాఖ-సమగ్రశిక్ష ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే. ఈ విషయంపై వివరణ అడిగేందుకు వార్త విలేఖరి ఫోన్ చేయగా ఆమె స్పందించలేదు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తాయి

- అనంతపురం జిల్లాలో జగనన్న క్రీడా సంబరాలను ప్రారంభించిన మంత్రి ఉష శ్రీచరణ్

క్రీడలను ప్రారంభిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్, క్రీడాకారులతో మంత్రి ఉషాశ్రీచరణ్

అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

.డిసెంబర్ 21న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర క్రీడామంత్రిత్వశాఖ, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న క్రీడా సంబరాలలో భాగంగా సోమవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి టోర్నమెంట్‌ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథిగా మంత్రి ఉషాశ్రీ చరణ్ హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జగనన్న క్రీడా సంబరాలు ద్వారా రాష్ట్రంలో క్రీడలు ప్రోత్సహించాలని ముఖ్యంగా యువతలో క్రీడా స్ఫూర్తిని నింపాలనే ఉద్దేశ్యంతో ఈ క్రీడా సంబరాలను ప్రభుత్వంనిర్వహిస్తోంది. క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమని, ఈ క్రీడల్లో గెలుపు సాధించిన వారికి మన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజున ప్రైజ్‌మనీతోపాటు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ-క్రాప్ నమోదులో రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో శ్రీ సత్యసాయి జిల్లా

-8 కోట్ల మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాం -389 ఆర్‌బికెలను జనవరి ఆఖరులోగా పూర్తి చేస్తాం -ముఖ్యమంత్రితో శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు

శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:

ఖరీఫ్ కాలంలో ఈ క్రాప్ నమోదు కార్యక్రమంలో 97% ఈ-కెవైసి చేయించి రాష్ట్రంలోనే శ్రీ సత్యసాయి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి వివరించారు. సోమవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి నుండి వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించగా, ఈ కార్యక్రమానికి పుట్టపర్తి కలెక్టరేట్‌లోని స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు కలెక్టర్‌తో పాటు జడ్పి ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, జిల్లా వ్యవసాయ అడ్వైజరీ బోర్డు కమిటీ ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వ్యవసాయ రంగం మీద 62 శాతం మంది జనాభా ఆధారపడి జీవిస్తున్నారని, రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందన్నారు. రైతన్నలకు నేడు అందిస్తున్న ఇన్‌పుట్ సబ్సిడీ, వైఎస్ఆర్ సున్నావడ్డీ, పంటరుణాల వడ్డీ రాయితీల క్రింద మొత్తం రూ.200 కోట్లను రాష్ట్ర వ్యాప్తంగా రైతన్నల ఖాతాలలోకి నేరుగా జమచేయడం జరిగిందన్నారు. ఏసీజన్‌లో జరిగే పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోపు నష్టపరిహారం చెల్లిస్తామన్న మాటను నిలబెట్టుకున్నారన్నారు. సాగుదారుకు రుణాలపై వడ్డీ భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా మూడవ యేడాది వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మీ దార్శనికతకు అనుగుణంగా జిల్లాను ఫ్రూట్స్‌అండ్ వెజిటబుల్ బాస్కెట్ అనే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాలో గ్రీన్ కవర్ పెంచడానికి సత్యసాయి ట్రస్ట్, ఈశ్వరీయ బ్రహ్మకుమారీ, ఆర్‌డిటి సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నామని, రాబోయే కాలంలో సుమారు 8 కోట్ల మొక్కలు నాటడానికి ప్రతిపాదనలు సిద్ధంచేశామన్నారు. అలాగే 389 రైతుభరోసా కేంద్రాలకు ప్రభుత్వ భవనాలను జనవరి నెలాఖరులోగా పూర్తి చేస్తాని, రైతు భరోసా పథకం ద్వాఆర 2 లక్షల 68 వేల మంది రైతులకు 308 కోట్లు విడుదలైనట్లు తెలియజేశారు. అలాగే 2021-22 సంవత్సరంలో డాక్టర్‌వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం క్రింద ఒక లక్షా 72 వేల మంది రైతులకు రూ.255.78 కోట్ల రూపాయలను విడుదల చేశారని, డాక్టర్ వైఎస్ఆర్ యంత్ర సేవ పథకం క్రింద 182 గ్రూపులకు రూ.15 కోట్ల విలువగల యంత్ర పరికరాలను, రూ.5.30 కోట్లకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు మరలా సున్నావడ్డీ రాయితీ క్రింద రబీ సీజన్‌కు 2020-21, ఖరీఫ్ 2021 సీజన్లకు సంబంధించి 1 లక్ష 30 వేల మంది రైతులకు రూ.25 కోట్ల 43 లక్షలు, ఈ ఖరీఫ్ సీజన్‌లో అధికవర్షాలకు పంటలు నష్టపోయిన 1861 మంది రైతులకు ఒక కోటి 43 లక్షల రూపాయలు విడుల చేయడం పట్ల జిల్లా రైతాంగం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, వ్యవసాయాధికారి సుబ్బారావు, అధికారులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు ఘననివాళులు అర్పించిన వైసీపీ నేతలు

అనంతపురం సిటీ, నవంబర్ 28 ప్రభాతవార్త

మహాత్మాజ్యోతిరావు పూలే 132 వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. జిల్లా వైకాపా కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి, జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి వైసీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి ఉషాశ్రీ చరణ్, అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, ఆర్డిసి రీజనల్ చైర్మన్ మంజుళ, ఏడిసి

ఆర్టీసి బస్సును ప్రారంభించిన ఎంఎల్‌సి

బస్సును ప్రారంభిస్తున్న ఎంఎల్‌సి

హిందూపురం, నవంబర్ 29 ప్రభాత వార్త : హిందూపురం - కదిరి ఆర్టీసి బస్సును మంగళవారం డిపో ఆవరణలో ఎంఎల్‌సి మహమ్మద్ ఇక్బాల్ జెండా ఊపి ప్రారంభించారు. తొలుత బస్సు వద్ద పూజలు నిర్వహించి అనంతపురం జెండా ఊపి సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ ప్రయాణీకులకు అనుగుణంగా బస్సులు నడపాలని ఆర్టీసి ఉద్యోగులు ప్రయాణీకుల సౌకర్యార్థం ఉత్తమ సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్ ఆవుల నరేంద్రరెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, ఆర్టీసి అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే సేవాదృక్పథం అలవర్చుకోవాలి

శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

హిందూపురం టౌన్, నవంబర్ 29 ప్రభాత వార్త : విద్యార్థి దశ నుండే సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎస్‌డి జిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్రకుమార్ అన్నారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు 7 రోజుల శ్రమదానం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పోచనపల్లి సమీపంలోని ఆంజనేయస్వామి, శివాలయాల సమీపంలో రహదారిలో గుంతలు పూడ్చి ఇరువైపులా వున్న ముళ్లకంపలు తొలగించి ఆలయాల పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రామీణప్రాంత పరిస్థితులపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి వుండాలన్నారు. పల్లెవాసుల పరిస్థితులు, సేవా కార్యక్రమాలతో నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పిఒ రాజన్న, సత్యనారాయణ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈడిగ సాధికార సమితి డైరెక్టర్‌గా చంద్రశేఖర్ నియామకం

చంద్రశేఖర్

లేపాక్షి, నవంబర్ 29 ప్రభాతవార్త : హిందూపురం నియోజకవర్గం టిడిపి రాష్ట్ర ఈడిగ సాధికార సమితి డైరెక్టర్‌గా చంద్రశేఖర్ ఎంపికైనట్లు లేపాక్షి మండల టిడిపి కన్వీనర్ జయప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి ఎప్పటికి ఉన్నత స్థానాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచెన్నాయుడు, బిసి సెల్ కన్వీనర్ కొల్లు రవీంద్రలు హిందూపురం నియోజకవర్గం ఈడిగ సాధికార సమితి డైరెక్టర్‌గా లేపాక్షి మండలానికి చెందిన ఈడిగ చంద్రశేఖర్‌ను నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఈడిగ సాధికార సమితి డైరెక్టర్‌గా ఎంపికైన చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. పార్టీ నాయకులతో కలిసి పార్టీ కార్యక్రమాల్లో విస్తారంగా పాల్గొంటానన్నారు. రాష్ట్ర నాయకత్వం తన మీద వున్న నమ్మకంతో తనకు అప్పగించిన ఈడిగ సాధికార సమితి డైరెక్టర్ పదవికి న్యాయం చేకూరుస్తానని తెలిపారు. డైరెక్టర్‌గా ఎంపికయ్యేందుకు సహకరించిన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె పార్థసారథి, లేపాక్షి మండల టిడిపి కన్వీనర్ జయప్ప, లేపాక్షి మండల సీనియర్ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మండల రజకాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణ కమిటీ ఎన్నిక

నూతన కమిటీని ఎన్నుకున్న దృశ్యం

చిలమత్తూరు, నవంబర్ 29 ప్రభాతవార్త : మండల రజకాభివృద్ధి సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి చిలమత్తూరు మండలంలోని రజకులు హాజరయ్యారు. ఇందులో భాగంగా కార్యనిర్వహణ కమిటీ ఎన్నిక శ్రీసత్యసాయి జిల్లా రజకాభివృద్ధి సంస్థ జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది. మండల అధ్యక్షులుగా సి.నాగరాజు, ఉపాధ్యక్షులుగా సి.నాగభూషణ్, సి.నందిని, సి.శివప్ప, సి.నాగరాజు, గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా సి.శ్రీరాములు, ట్రెజరర్‌గా విజయ్‌కుమార్, గౌరవాధ్యక్షులుగా సి.శంకరప్ప, కార్యదర్శులుగా గంగాధర్, వెంకటేశులు, నాగమణి, ఆదిమూర్తి, ఈసిమెంబర్స్‌గా రవికుమార్, రమేష్, అనిల్, నరసింహప్ప, శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

లింగవివక్షతపై ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, నవంబర్ 29 ప్రభాతవార్త : మండల కేంద్రం లేపాక్షిలో లింగవివక్షతపై మంగళవారం ర్యాలీ నిర్వహించారు. నంది విగ్రహం ముందు తహశీల్దార్ బాబు ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీ నంది విగ్రహం నుండి బస్టాండ్ వరకు సాగింది. బస్టాండ్‌లో విద్యార్థులు, ఐసిడిఎస్ సిబ్బంది మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో లింగవివక్షత అవసరం లేదన్నారు. అమ్మాయిలు అయినా అబ్బాయిలైనా ఒకటేనన్నారు. ఎవరైనా ఉన్నత చదువు చదివించే బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. లింగవివక్షత చూపడం వల్ల స్త్రీల శాతం తగ్గిపోతుందన్నారు. దీంతో మానవాళికి ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓరియంటల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విబిసి గిరి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గంగరత్నమ్మ, ఎపిఎం జయచంద్ర, ఆనిమేటర్లు మాలతి, మాలమ్మ, ప్రభావతి, నరసింహప్ప, సౌజన్య, అంగన్‌వాడి కార్యకర్త సంపూర్ణ, ఓరియంటల్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రాయలసీమ అభివృద్ధి హక్కుల రక్షణ కార్యక్రమం

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త : రాయలసీమలో అభివృద్ధి నోచుకోక మూలనపడ్డ నీటి ప్రాజెక్టులు, హక్కులు సాధన అభివృద్ధి కొరకు రాయలసీమ తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు ఏర్పాటు చేసుకున్న రాయలసీమ అభివృద్ధి హక్కుల రక్షణ కోసం కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి హాజరైన కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు.

సమావేశానికి హాజరైన టీడీపీ నేతలు

సుప్రీం కోర్టు తీర్పుతో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలి

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త : పట్టణంలోని ఉన్నం క్యాంపు కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిన్నటి రోజున దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు వివేకానంద హత్య కేసును ఆయన కూతురు అభ్యర్థన మేరకు తెలంగాణకు బదిలీ చేయడం జరిగిందని, సొంత చెల్లెలికి న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్ర ప్రజలకు ఏమి న్యాయం చేస్తావు అందుకే నీకు పరిపాలన చేతకాదన్న విషయం అందరికీ తెలిసిందని వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇక అమరావతి రాజధాని విషయంలో కూడా రాష్ట్రప్రభుత్వానికి వ్యతిరేకంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని, మూడు రాజధానుల పేరుతోకేవలం ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని తేలిపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాది కోర్టులో న్యాయ రాజధాని ఎక్కడికి మార్చడం లేదని అమరావతిలోనే ఉంటుందని పేర్కొన్నారని తెలిపారు. ఇప్పటికైనా వైకాపా నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పుకుంటున్నారని, ఎడవలేక నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి

బెలుగుప్ప, నవంబర్ 29 ప్రభాతవార్త : స్థానిక కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థి శ్వేత (9వ తరగతి) కబడ్డీ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైందని ఎస్‌ఓ మంజుళ తెలిపారు. జిల్లా స్థాయిలో బత్తలపల్లి మండలం లో గెలిచిన శ్వేతాకు ఉపాధ్యాయురాల బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిడి రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

అయ్యా ఆర్టిసి డిఎం విద్యార్థుల పట్ల చిన్నచూపు తగునా..? - ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ

- పేద విద్యార్థులకు కళాశాల సమయానికి బడి బస్సులు నడపాలి
- కళ్యాణదుర్గం టు నూతిమడుగు విద్యార్థులకు బస్సు నడపాలి

విద్యార్థులతో కలిసి ఆర్టిసి డిపో ముందు నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త : విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని, పేద విద్యార్థులకు కళాశాల సమయానికి బడి బస్సులు నడపడంలేదని వెంటనే కళ్యాణదుర్గంటునూతిమడుగు విద్యార్థులకు బస్సు నడపాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కళ్యాణదుర్గం డిపో ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం పట్టణంలో చదువుతున్న విద్యార్థులకు సరైన సమయానికి బస్సులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. కళ్యాణదుర్గం నుంచి బుట్టవానపల్లి, ఎగువపల్లి, రాంపురం, మంగళకుంట, వయా నూతిమడుగు, వెళ్లే బస్సు కళాశాల బస్సు కళాశాల సమయానికి నడపడం లేదన్నారు. దీంతో విద్యార్థులు చాలా ఇబబందులు పడుతున్నారన్నారు. వెంటనే డిపో మేనేజర్ స్పందించి సమయానుకూలంగా బస్సులు వేయాలని, డ్రైవర్లు సమయపాలన పాటించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా ఉపాధ్యక్షులు సాయికుమార్‌నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వంశి, తాలూకు ఉపాధ్యక్షులు మహ్మద్, నిఖిల్, సుదీప్, రాజశేఖర్, అభి, అమరేష్, మధు, బాలాజీ, రఘు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

లింగవివక్షతపై మహిళల ఆధ్వర్యంలో ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

విడపనకల్లు, నవంబర్ 29 ప్రభాతవార్త : లింగవివక్షతపై మండ లంలోని గడేకల్లు గ్రామంలో మంగళవా రం మహిళల ఆధ్వ ర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఇన్‌చార్జ్ ఎంపిపి పుష్పావతి మాట్లాడుతూ లింగవివక్షత నిర్మూలించడానికి సమాజం లో లింగ వివక్షతపై అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరమన్నారు. ఇందిరాగాంధీ, ప్రతిభాపాటిల్, కల్పనాచావ్లా, జయలలిత, మమతామెనర్జీ లాంటి కుటుంబాల వారు లింగవివక్షత చూపి వుంటే ఇలాంటి గొప్ప మహిళామణులు చరిత్రలో కానీ, నేటి సమాజంలో కానీ ఉండేవారు కాదన్నారు. ప్రతి కుటుంబంలో సమాజంలో ప్రతి వ్యక్తి లింగ వివక్షతను నిర్మూలించడానికి తోడ్పడాలన్నారు. లింగ వివక్షత నిర్మూలిం చడంలో ప్రస్తుత సమాజంలో ఎవరైనా వున్నారు అంటే దేశంలోనే అది మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచులు, డైరెక్టర్లు, చైర్మన్లు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రంగాల్లో మహిళకు ప్రాధాన్యత ఇస్తూ 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంటి నాయకుడు ప్రతి రాష్ట్రంలోను వుంటే మహిళలు ముందడుగు వేస్తారని, లింగ వివక్షతను రూపుమాపుతారని తెలియచేశారు. లింగ నిర్ధారణ చేసే సెంటర్లపై, భ్రూణహత్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సుశీల, ఉపసర్పంచు పార్వతి, పంచాయతీ కార్యదర్శి శిల్ప, ఐకెపి సిబ్బంది తిమ్మారెడ్డి, హెల్త్‌శాఖ సుగుణ, ఉమాశంకర్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పి

రికార్డులు పరిశీలిస్తున్న డిఎస్‌పి నరసింగప్ప

విడపనకల్లు, నవంబర్ 29 ప్రభాతవార్త : పోలీసుస్టేషన్ వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం విడపన కల్లు పోలీసుస్టేషన్‌ను గుంతకల్లు డిఎస్‌పి నరసింగప్ప తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పోలీసుస్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి స్టేషన్ శుభ్రత గురించి ఆరా తీశారు. ప్రస్తుతం బాగుందని ఇలాగే కొనసాగించాలని తెలియచేశారు. పోలీసుస్టేషన్‌లోని పలు రికార్డులను, పెండింగ్‌లో వున్న కేసుల వివరాల గురించి ఎస్ఐ సురేష్‌బాబును అడిగి తెలుసుకున్నారు. రికార్డులు, కేసుల విచారణ, పోలీసుస్టేషన్ పరిశుభ్రత, పనితీరు విషయంలో సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం సిబ్బంది బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్‌బాబు, ఎఎస్ఐ దీన్‌దయాల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గడపగడపలో ప్రభుత్వ విప్‌కు ఘన స్వాగతం


విప్ కాపును సన్మానిస్తున్న దృశ్యం

రాయదుర్గం, నవంబర్ 29 ప్రభాతవార్త : రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి నియోకజవర్గం వ్యాప్తంగా ప్రజా అభివానం పెరగడం ప్రజల హృదయ నేతగా సుస్థిర మైన స్థానాన్ని పొందుతున్నారు. ఆయనకు ప్రజల పట్ల సానుకూలంగా స్పందించడం ప్రభుత్వ కార్యక్రమాలు ప్రచార పర్వంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడడం సంక్షేమ పథకాల లబ్దిలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడంలో కాపు దిట్టా. సాధ్యమైనంత వరకు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేయడం సమస్యలు ఉన్న ప్రజలకు తన వంతు సహకారం అందిస్తుండడంతో ప్రజల్లో కాపు పట్ల విశాస్వం, ప్రేమ నమ్మకం అభిమానం సుస్థిరమైన స్థానం సాంపాదించి పెట్టాయి. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించడంతోపాటు విప్ కాపు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమము అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు తీవ్రంగా పరితపించడం అధికారులను ఆదేశించాడు అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి సక్రమంగా సంక్షేమ పథకాలు లబ్దిని చేకూర్చడంలో ఆయన సఫలీకృతం అయ్యారు. అవసరమైతే కష్టాల్లో ఉన్న ప్రజల కొరకు సొంత డబ్బు కూడా ఖర్చు పెట్టి సాయం అందించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ది , మరో పక్క సొంత డబ్బుతో ప్రజల సమస్యలు పరిష్కరించిన ప్రజల హృదయ నేతగా ఎదిగిపోయారు. రాయదుర్గం నియోజకవర్గంలో కనేకల్ మండలం 43 గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆ గ్రామంలోని ప్రజలు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి ఘనంగా సన్మానించారు.

అన్నివ్యవస్థలను భ్రష్ట పట్టించమే చంద్రబాబునాయుడు ధ్యేయం - ప్రభుత్వ విప్ కాపు

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గం, నవంబర్ 29 ప్రభాతవార్త: : ..ప్రజాస్వామ్యం రాజ్యాంగం హక్కులు నీతి నిజాయితీ ఇలా పెద్ద పెద్ద పదాలు ఉపయోగించే చంద్రబాబునాయుడు కాలువ శ్రీనివాసులు వీటిని ఆచరణలో చాలా నీచంగా వ్యవహరిస్తున్నారని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 23 మంది ఎమ్మెల్యేలను సంతలో పశువుల కొని శాసన వ్యవస్థను సర్వనాశనం చేశారన్నారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా బుక్కైన చంద్రబాబునాయుడు ఇప్పటికీ ఆ వాయిస్ తనది కాదని ఖండించలేదు. ఈ విషయాలను పరిశీలిస్తే శాసన, రాజ్యాంగ వ్యవస్థలను సర్వనాశనం చేయడమే కాకుండా భ్రష్టు పట్టించారు. పాలన విభాగంలో ఏబి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్‌ను అడ్డదిడ్డంగా వాడుకున్నారన్నారు. ఐఏఎస్ అధికారి శ్రీ లక్ష్మీపై తప్పుడు కేసులు పెట్టిన కోర్టు ఈ కేసులో శ్రీ లక్ష్మీది ఏలాంటి తప్పు లేదని తీర్పు ఇవ్వడంతో పరిపాలన వ్యవస్థను కూడా సర్వనాశనం చేశారు. న్యాయ వ్యవస్థలో తెలుగుదేశం పార్టీది జరుగుతుందని అనుమానాలు రేకిస్తున్నాయన్నారు. అమరావతి రాజధానిలో మూడు నెలల్లోపు స్థలాలు ఇవ్వాలి ఆరు నెలల్లో గృహాలు కట్టించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించడంతోపాటు లక్షల కోట్ల రూపాయలతో పనులు చేయించాల్సి ఉంటుందని హైకోర్టు తన పరిధిలో దాటిందని హైకోర్టుకు ఏమైనా టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నాయా ఇలా అయితే క్యాబినెట్ ఎందుకు అనేప్రశ్నలు వేస్తోందని దీని బట్టి చూస్తే న్యాయ వ్యవస్థను కూడా చంద్రబాబు భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మునిసిపల్ మాజీ చైర్మన్ గౌని ఉపేందర్‌రెడ్డి, గుమ్మగట్ట జెడ్పిటిసి పిఎస్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇ.. అధికారులు మాకోద్దు బాబు

వేళకురాని అధికారులు.. సమావేశాన్ని బయ్‌కాట్ చేసిన సర్పంచులు

-వాడివేడిగా మండల సర్వసభ్యసమావేశం

వాగ్వివాదానం చేస్తున్న సర్పంచ్ పరమేష్

లనేలపై భైఠాయించిన సర్పంచ్ మంజు

రొద్దం, నవంబర్ 29 ప్రభాతవార్త : సర్వసభ్యసమావేశానికి ఉదయం 10 గంటలైనా అధికారులకు రాకపోవడంతో సర్పంచులు సమావేశాన్ని బాయ్‌కాట్ చేశారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఎంపిపి చంద్రశేఖర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. అధికారులు కార్యాలయానికి ఇష్టం వచ్చినట్లు సమపాలన పాటించకుండా వస్తున్నారు ఎందుకని ప్రశ్నించారు.అలాగే గడపడప కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరువుతున్నా మండలంలో అన్ని శాఖ అధికారులు హాజరు కాకుండా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని.. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఎనలేని సంక్షేమ పథకాలు అమలు చేసి అందిస్తుంటే, అధికారులు చెడ్డ పేరు తెస్తున్నారన్నారని మండి పడ్డారు. ఇదే చివరి ఆవకాశం ఇస్తున్నామని.. ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే క్షమించే పరిస్థితి లేదని అధికారులకు ఘాటుగా హెచ్చరించారు. సమావేశంలో శాఖల వారీగా కార్యక్రమాలను తెలిపారు. ఏపిఓ జగదీష్, ఏఈ శ్రీనివాసమూర్తిలపై సర్పంచుల సంఘం అధ్యక్షులు పరమేష్, కంబాలపల్లి సర్పంచ్ మంజు, రొద్దం సింగిల్ విండోఅధ్యక్షులు లక్ష్మీనారాయణ లపై ధ్వజమెత్తారు. ఏపీఓ జగదీష్ సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని..ఫీల్డ్ అసిస్టెంట్లకు సరైన జీతాలు నెల వారిగా జీతాలు రాసి పంపితే గ్రామాల్లో ఉపాధి హామీ పనులు సక్రమంగా చేయిస్తారని.. జీతలు రాకుంటే ఏలా పనులు చేయిస్తారని మండి పడ్డారు. తమ పరిధిలోనున్న గ్రామ కార్యదర్శులు కనీస సమాచారం కూడా ఇవ్వడం లేదని.. చుట్టపు చూపులా విధులు నిర్వహిస్తున్నారన్నారు. సర్వసభ్య సమావేశంలో ఎన్ని మార్లు అధికారులు తీరు మార్చుకోవాలని తెలిపినా ఏమాత్రం మార్పురాలేదని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి సమావేశాలు ఎందుకని అసహనం వ్యక్తం చేశారు. కంబాలపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ తొమ్మిది నెలలుగా జీతాలు అందలేదక పంచాయతీలో ఉపాధి పనులు పెట్టలేదని..దీంతో మాకు చెడ్డ పేరు వస్తోందని.. సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ మంజు నేలపై భైఠాయించారు. వారం రోజులలోపు సమస్య పరిష్కరిస్తామని జెడ్పిటిసి పద్మా అక్కులప్ప, ఎంపిడిఓ రాబర్ట్ విలన్స్ సర్ధి చెప్పడంతో సర్దుకున్నాడు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనంతాచారి, సీడీపీఓ శాంతలక్ష్మీ, డాక్టర్ జగదీష్, మండలంలోని అన్ని శాఖల అధికారులు సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శ్రీ సుభ్రమణ్యేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవం

శ్రీ సుభ్రమణ్యేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం ప్రభాతవార్త : పట్టణంలోని వెలసిన శ్రీ సుభ్రమణ్యేశ్వరస్వామి దేవాయంలో శ్రీ సుభ్రమణ్య షష్టి సందర్భంగా బ్రహ్మరథోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలయంలో శ్రీ సుభ్రమణ్యేశ్వరస్వామి విగ్రహానికి అభిషేకాలు, నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని అలయం నుండి రథోత్సవ ప్రాంగణానికి ప్రత్యేక ఉత్సవహానంలో మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం రథోత్సవ హోమం నిర్వహించి, ఉత్సవ విగ్రహాన్ని నూతనంగా నిర్మించిన కొత్త రథంలో మంగళవాయిద్యాల నడుమ ప్రతిష్టించారు. ఉదయం మడుగు తేరు, అనంతరం సాయంత్రం మైలతేరు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్యవైశ్య మహిళలు రథోత్సవం సందర్భంగా పరస్పర శుభాకాంక్షలు తెలుపుకుంటూ వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి అర్యవైశ్యులు ప్రత్యేకంగా పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల అవకతవకలపై విచారణ జరిపించండి

-సిపిఐ తాలూకా కార్యదర్శి గోపాల్ ఆర్‌డిఓకు ఫిర్యాదు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల అవకతవకలపై ఆర్‌డిఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం-ప్రభాతవార్త : పశ్చిమ రాయలసీమ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లుగా సరైన అధారాలు లేకుండా నమోదు చేసుకున్న ఓటర్లపై విచారణ జరిపించాలని సిపిఐ తాలూకా కార్యదర్శి గోపాల్ ఆర్‌డిఓ నిశాంత్‌రెడ్డికి ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ 81లో 209 ఓటర్లు నమోదు చేసుకోగా, అందులో 57 ఓట్లు సరైన అధారాలు లేకుండా నమోదు చేసుకున్నట్లు అనుమానాస్పదంగా ఉన్నాయని, వాటిపైన విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేసారు. వందల మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల ఓట్లను తిరస్కరించడం వెనుక ప్రభుత్వ హస్తం ఉందని ఆరోపించారు. ఫారం-19లో పొందుపరచిన వివరాలు ఒకదానికొకటి భిన్నంగా ఉన్నాయని, మూడు సంవత్సరాలు ఇపిఎఫ్ వివరాలు లేకుండానే నమోదు చేసుకున్నట్లు ఆరోపించారు. బోగస్ ఓటర్లపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరసింహులు, ఓంకార్, బుడేన్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులందరికీ పంట రుణాలు మంజూరు చేయాలి

-యూనియన్ బ్యాంకు ముందు కౌలు రైతు సంఘం ధర్నా

మేనేజర్ రామాంజినేయులుకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఉరవకొండ, నవంబర్ 29 ప్రభాతవార్త : 2019 కౌలుదారు చట్టం ప్రకారం సీసీఆర్ కార్డులు కల్గిన కౌలు రైతులందరికీ పంట రుణాలు మంజూరు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రంగారెడ్డి, రైతు సంఘం తాలుకా కార్యదర్శి బి.జ్ఞానమూర్తి డిమాండ్ చేశారు. పట్టణంలోని గుంతకల్లు రోడ్డులోగల యూనియన్ బ్యాంకు (కార్పొరేషన్) ముందు మంగళ

03ATP29_03ATP29.qxd 29-11-2022 PM 10:49 Page 1

అమరావతి పై సిఎం చర్యలకు చన్నీళ్లు చల్లినట్లు అయింది
- టి.లక్ష్మినారాయణ వెల్లడి

అనంతపురం, నవంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

అమరావతి రాజధానిని విచ్ఛిన్నం చేయడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కుటిల రాజనీతిపై సుప్రీం కోర్టు చన్నీళ్లు చల్లిందని ప్రముఖ విశ్లేషకులు, సామాజిక ఉద్యమకారుడు టి.లక్ష్మినారాయణ ఒక ప్రకటనలో అభిప్రాయ పడ్డారు. సుప్రీం కోర్టు తీర్పుపై ఈ విధంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని వ్యాజ్యంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2022 మార్చి 3న తీర్పు ఇచ్చింది. నెల, మూడు నెలలు, ఆరు నెలల గడువుల్లో చేయాల్సిన నిర్మాణ పనులకు సంబంధించి నిర్దిష్టమైన కార్యచరణపై ఆదేశాలు జారీ చేసింది. తీర్పును శిరసావహించి, అమలు చేయడానికి కార్యచరణ చేపట్టి, గడువు పెంచామని హైకోర్టుకు విన్నవిం చుకుని ఉండవచ్చు, లేదా, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ మార్చి నెలలోనే సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసి, మధ్యంతర ఉత్తర్వులిమ్మని కోరి ఉండవచ్చు. అలా చేయలేదు. హైకోర్టు విధించిన ఆరు మాసాల గడువు ముగిసిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది అని ఆయన అభిప్రాయ పడ్డారు. ఇది ఒక సామాన్యుడిగా నా కొచ్చిన ధర్మ సందేహ: స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయడంలో ప్రభుత్వం ఆలస్యాన్ని మన్నించి, సుప్రీం కోర్టు అనుమతించడం వరకు అర్థం చేసుకోవచ్చు. కానీ నిర్మాణపనుల విషయంలో హైకోర్టు విధించిన గడువు ముగిసిన తరువాత కోర్టు ధిక్కరణ కేసును ఎదుర్కొంటున్న నేపథ్యంలో మాట వరసకు కూడా హైకోర్టును అమలు చేయ దానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఏమైనా ఉన్నాయా..! గడువును పెంచమని అడిగితే తిరస్క రించబడిందా..! అని ఒక్క మాట కూడా అడగ కుండా సుప్రీం కోర్టు స్టే మంజూరు చేయడం కాస్త ఆశ్చర్యం కలిగించింది. దీని వల్ల కోర్టు ధిక్కరణ కేసు నుంచిరాష్ట్ర ప్రభుత్వం బయట పడవచ్చు. అంతే..! అంతకు మించి ఊరట జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో లభించలేదు అని లక్ష్మినారాయణ అన్నారు. వికేంద్రీకరణ చట్టం, సిఆర్‌డిఏ సవరణ చట్టాన్ని ప్రభుత్వం ఉపసం హరించుకున్నది, అమరావతే రాజ ధాని, హైకోర్టు అమరావతిలోనే ఉన్నదని ప్రభుత్వం తరుపున సుప్రీం కోర్టులో విన్నవించడం జరిగింది అన్నారు. ఈ పూర్వ రంగంలో ఈ కేసులో తీర్పు వచ్చేంత వరకు ప్రాంతీయ విద్వేశాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్ప డకుండా ప్రభుత్వంలోని పెద్దలు, పాలక పార్టీ నేతలు -శ్రేణులు సంయమనం పాటిస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు.

టి.లక్ష్మినారాయణ

పారిశుద్ధ్యంపై కమిషనర్ పర్యవేక్షణ

అనంతపురం, నవంబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి మంగళవారం నగరంలోని పలు ప్రాంతాల్లో తిరిగి శానిటేషన్‌పై ఆకస్మిక తనిఖీ చేశారు. నగరంలోని నవోదయ కాలనీ, హౌసింగ్ బోర్డు, లక్ష్మి నరసయ్య కాలనీ మొదలగు ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య పర్యవేక్షణ చేశారు. పర్యవేక్షణలో భాగంగా కొందరు దుకాణాదారులు కాలువలో,రోడ్లపైన చెత్త వేయడం గమనించారు. అట్టి వారిపై ఎందుకు అపరాధ రుసుము వేయుటం లేదని, అలాగే శానిటేషన్ సిబ్బంది చేతులకు గ్లౌసులు వేసుకోవడం కానీ తదితర జాగ్రత్తలు తీసుకోవడం లేదని పరిశీలించి అక్కడి పారిశుద్ధ్య కార్యదర్శిలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు అందించవలసిన పరికరాలు, వసతులపై ఎం.హెచ్ఓ గంగాధర్‌రెడ్డి, ఎస్ఈ నాగమోహన్‌తో చర్చించారు. 5 రోజుల్లో వారికి ఇవ్వాల్సిన పరికరాలు, వసతులు కల్పించాలని కమిషనర్ భాగ్యలక్ష్మి ఆదేశించారు. ఆ తరువాత పాతూరు 12వ డివిజన్‌లోని పోస్టాఫీస్ దగ్గర దీర్ఘకాలికంగా చెత్తను వేస్తూ అపరిశుభ్రతతో, దుర్వాసన కలిఇ స్తూ ఉన్న ప్రాంతాన్ని శుభ్రం చేయించి అక్కడ ఎవరు మూత్ర విసర్జన చెయ్యకుండా, చెత్త చెదారము వెయ్యకుండా గోడకు రంగులు వేయించి మొక్కలు నాటించి వాటికి మెష్ ఏర్పాటు చేసి అక్కడ కూర్చునేందుకు బెంచిను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. 12వ డివిజన్ కార్పోరేటర్ బాబా దగ్గర ఉండి చేయించిన ఈ కార్యక్రమమును నగర పాలక సంస్థ కమిషనర్ అభినందనలు తెలిపారు.

పారిశుద్ధ్య పనులపై పర్యవేక్షణ చేస్తున్న కమిషనర్

జాతీయ సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ బాల, బాలికల జట్లు మొదటి స్థానం కైవసం

ఎస్కేయూ, నవంబర్ 29 ప్రభాతవార్త

35వ సబ్ జూనియర్ జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలు ఈ నెల 25 నుంచి 29 వరకు కర్నూలు పట్టణంలో మాంటిస్సోరి క్యాంపు, డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం వేదికగా జరిగాయి. 22 రాష్ట్రాల నుంచి దాదాపు 900 మంది క్రీడాకారులు వివిధ రాష్ట్రాల నుంచి బాల, బాలికలు పాల్గొన్నారు. మంగళవారం టోర్నమెంట్ ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు కలెక్టర్ పి.కోటేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు ఎస్వి.మోహన్‌రెడ్డి, సాఫ్ట్‌బాల్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఎల్ఆర్.మౌర్య, శ్రీకాంత్ తోరాట్, వెంకటేషులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. క్రీడలు వ్యక్తి మానసిక, శారీరక ఎదుగుదలకు తోడ్పడుతా యని క్రీడాకారులు నాయకత్వ లక్షణాలతోపాటు మానసిక ఒడిదుడుకులను తుట్టుకునే శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటాడని అలాగే గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ టోర్న మెంట్‌లో ఆంధ్రప్రదేశ్ బాల, బాలికల జట్లు మొదటి స్థానం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు కుబేర్, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో కలెక్టర్, మాజీ ఎమ్మెల్యే తదితరులు

పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులవుతున్న యువత
- పార్టీని బలోపేతం చేసి 2024 ఎన్నికల్లో జనసేనాని ముఖ్యమంత్రిని చేద్దాం - జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్

అనంతపురం అర్బన్, నవంబర్ 29 ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులైన యువత జనసేన పార్టీలోకి చేరడం శుభ పరిణామం అని జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్ అన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాల యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన పాతిక మంది యువకులు జనసేన పార్టీ సిద్ధాంతాలకు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై టిసి.వరుణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరారు. వారికి జిల్లా అధ్యక్షులు వరుణ్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. త్వరలోనే కళ్యాణదుర్గం నియోజకవర్గం మండల కమిటీలు, పట్టణ కమిటీలు వేసి యువతకు సంబంధిత స్థానం కల్పిస్తామన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని స్థానికంగా ఉన్న సమస్యల గురించి టిసి. వరుణ్ సుదీర్ఘంగా వారితో చర్చించారు. అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కారమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేద్దామని వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోరాప్తాడు ఇన్ చార్జ్ సాకే పవన్‌కుమార్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లాకార్యదర్శిలు కిరణ్ కుమాం, కంబదూరు మండల అధ్యక్షులు చంద్రమౌలి, శెట్టూరు మండల అ ధ్యక్షులు కాంతరాజు, బ్రహ్మ సముద్రం మండలం అధ్యక్షులు ఆంజినేయులు, ఉపాధ్యక్షులు చెర్లోపల్లి రామలింగ, ప్రధాన కా ర్యదర్శి లక్ష్మణ, గురుస్వామి, కార్యదర్శి సతీష్‌కుమార్, నాయకులు వంశీ, వీర మహిళ షేక్‌తార, జాకీర్, హర్ష, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యువతను పార్టీలోకి ఆహ్వానిస్తున్న టిసి వరుణ్

సర్పంచుల సమర శంఖారావం కార్యక్రమాన్ని అడ్డుకోవడం దారుణం
- పంచాయితీ రాజ్ ఛాంబర్ సభ్యులు డేగల కృష్ణమూర్తి

శింగనమల, నవంబర్ 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవి.బి. రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి విరు ప్రతాప్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి ముత్యాలరావు ప్రారంభించిన సర్పంచుల సమర శంఖారావాన్ని పోలీసులు అడ్డగించి అలిపిరి మెట్ల దగ్గర నుంచి పోలీస్‌స్టేషన్‌కు తరలించడాన్ని పంచాయితీ రాజ్ ఛాంబర్ సభ్యులు డేగల కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడ్డగించిన వారిని చంద్రగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించి నిర్బంధించడం దారుణమని ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులపర్తి నాని, ఎమ్మెల్సీ దొరబాబు నాయుడు వీరిని పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా పంచాయితీరాజ్ ఛాంబర్ సభ్యులు కృష్ణమూర్తి మాట్లాడుతూ.. సర్పంచుల నిధులు, విధులు అధికారాల సాధన కోసం, కేంద్ర ప్రభుత్వం 14, 15 ఆర్థిక నిధుల ద్వారా 12,918 గ్రామాల సర్పంచులకు పంపిన 8,660 కోట్ల రూపాయలు తిరిగి సర్పంచుల పిఎఫ్ ఎంఎస్ ఖాతా ల్లోకి జమా చేయాలని గ్రామ సచివాలయాలను సర్పంచుల ఆధ్వర్యంలో తీసుకురావాలన్నారు. సర్పం చులకు, ఎంపిటిసిలకు 15 వేలు, ఎంపిపిలకు, జడ్పిటిసిలకు 30వేలు గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. కలియుగ వైకుంఠ దైవమైనటువంటి వెంకటేశ్వర స్వామి వారి పాదాల సన్నిధిలో అలిపిరి మెట్ల మార్గం ప్రారంభం నుంచి తిరుమల వరకు నడక మార్గాన సర్పంచులు, నాయకులు నడిచి వెళ్లి స్వామి వారిని దర్శించు కోవాలని, రాష్ట్ర ప్రభుత్వం మనస్సు మార్చాలని సర్పంచుల 12 డిమాండ్లను నెరవేర్చాలని, ఆ ఏడు కొండల స్వామిని దర్శించుకుని ప్రార్థిస్తూ గ్రామ ప్రజల అభివృద్ధికై సర్పంచుల సమర శంఖారావాన్ని ప్రారంభ సూచికగా పూరించి భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలకు శ్రీవారి ఆశీసులతో శ్రీకారం చుట్టాలని కార్యక్రమాన్ని చేపడితే మమ్మల్ని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

నిరసన తెలుపుతున్న టిడిపి నేతలు

పోలీసులతో మాట్లాడుతున్న వైవి.బి.రాజేంద్ర ప్రసాద్

మహిళా సాధికారత, బాలల హక్కుల పరిరక్షణతో యువత పాత్రే కీలకం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం పట్టణంలో ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో జిల్లా బాలల పరిరక్షణ సమితి, మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత విభాగం ఎస్ఎస్‌బిఎన్ కళాశాల సంయుక్తంగా మహిళలు, బాలల హక్కుల పరిరక్షణ లోయువత పాత్ర అనే అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ రాజు అధ్యక్షతన ఒక్కరోజు సెమి నార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారిని డాక్టర్ శ్రీదేవి, విశిష్ట అతిథులుగా బాలల సంక్షేమ సమితి మేడా రామలక్ష్మి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. మహిళా సాధికారత కోసం, బాలల హక్కుల పరిరక్షణ కోసం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు పథకాలు అమలు చేస్తున్నప్పటికీ నేటికీ సమాజంలో మహిళలు, బాలికలు హింసకు గురవుతుండడం శోచనీయం అన్నారు. ఆపద సమ యంలో సత్వర సహాయం కోసం 24 గంటలు పనిచేస్తున్న చైల్డ్‌లైన్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181, పోలీస్ హెల్ప్ 100 లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. చివరగా కార్యక్ర మంలో పాల్గొన్న 200 మంది విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేయడమైంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ బిఎన్ కళాశాల ప్రెసిడెంట్ రమణారెడ్డి, సెక్రెటరీ డాక్టర్‌ని ర్మలమ్మ, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ మనోజని, డివిలీగల్ కౌన్సిలర్ నర్మద, యునిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ నాగేంద్ర, ఐసిపిఎస్ సిబ్బంది నాగలక్ష్మి, కౌన్సిలర్ సంధ్య, సఖి కేంద్రం లీగల్ కౌన్సిలర్ శ్రీకళ, దుర్గ, లెక్చరర్లు, పుణ్యవతి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అతిథులు

ప్రమాదంలో గాయపడ్డ మాజీ ఎంపిటిసి కుళ్లాయప్పను పరామర్శించిన టీడీపీ నేతలు

శింగనమల, నవంబర్ 29 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ శింగనమల మాజీ ఎంపిటిసి-2 కుళ్లాయప్పను తెలుగు దేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ జడ్పిటిసి కె.రామలింగారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పరామర్శించారు. మంగళవారం రోడ్డు ప్రమాదం విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు జిల్లా కేంద్రం లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని ఆయన వద్దకు వెళ్లి పరామర్శించారు. కుటుంబానికి ధై ర్యం చెప్పారు. అనంతరం వైద్యులను సంప్రదించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, రైతు విభాగం పార్లమెంట్ అధికార ప్రతినిధి తిప్పన్న, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్య నిర్వ హక కార్యదర్శి బండి పరుశురామ్, వాణిజ్య విభాగం కార్యదర్శి దేరంగుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

కుళ్లాయప్పను పరామర్శిస్తున్న టీడీపీ నేతలు

ఘనంగా అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీ జన్మదిన వేడుకలు

అనంతపురం, నవంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెఎల్ మురళీ జన్మదిన వేడుకలు తన నివాసంలో అట్టహాసంగా నిర్వహజంచారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తెలుగు దేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరవగా, వీరితోపాటు సిపిఐ, బిజెపి, జనసేన నాయకులు ఆయన నివాసానికి వచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బోండా ఉమా, జెసి ప్రభాకర్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, జెసి పవన్‌రెడ్డి, పల్లె రఘునాథరెడ్డి, బుగ్గయ్య చౌదరి, కెఎం జక్కీవుల, కెఎం సైఫుల్లా, జెఎం బాషా, షకీల్ షఫి, కొండవీటి సుధాకర్ నాయుడు, శింగనమల రవీంద్రనా యుడు, తెలుగుదేశం పార్టీమెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రామలింగారెడ్డి, మణికంఠబాబు చెక్కా నాగేంద్ర, డిఫ్ ప్రకాష్, మార్కెట్ శ్రీధర్ వెన్నెల కృష్ణ, దండు శ్రీనివాసులు, మదన్ మోహన్‌రాజు, అనిల్ నాయుడు తదితర టిడిపి నేతలు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

జెఎల్ మురళీ

జాకీ దుస్తుల పరిశ్రమను లూటీ పరిశ్రమ అనడానికి సిగ్గుండాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, నవంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

కరువు జిల్లాలో 12 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే జాకీ దుస్తుల పరిశ్రమను లూటీ పరిశ్రమ అనడానికి రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి సిగ్గుండాలని సిపిఐ జిల్లా కార్దయర్శి జాఫర్ విమర్శించారు. రాప్తాడు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి 10 కోట్ల రూపాయలు డిమాండ్ చేయడంతోనే జాకీ దుస్తుల పరిశ్రమ వెనక్కు వెళ్లిందని, ఈ అంశంపై మాట్లాడిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను కించపరిచేలా మాట్లాడటం, ఎమ్మెల్యే సోదరుడు తోపుదుర్తి చందు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహా ఆయన తనయుడు నారా లోకేష్ బాబును చంపుతామని బెదిరించడం తదితర అంశాలపై సీపీఐ జాఫర్ ఆ పార్టీ నాయకులు వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలసి మంగళవారం జిల్లా కేంద్రంలోని డిఐజి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ముందుగా అఖిల పక్ష నాయకులు ర్యాలీగా బయల్దేరి డిఐజి కార్యాలయానికి చేరుకున్నారు. డిఐజి లేకపోవడంతోకార్యాలయ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, తెలుగు దేశం పార్టీ రాప్తాడు కన్వీనర్ కొండప్ప, నాయకులు నారాయణస్వామి, రమణ, కాంగ్రెస్ ఫార్టీ ఎస్సీ సెల్ నాయకులు శంకర్, గోవిందు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, రామకృష్ణ, కేశవరెడ్డి, రమణ, నగర సహాయ కార్యదర్శి అల్లిపిరా, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుళ్లాయస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమై మంచి సేవలు అందించండి
-ఏఆర్ నుంచి సివిల్ కన్వర్షన్ అయిన కానిస్టేబుళ్లకు ఎస్పీ సూచన

అనంతపురం క్రైం, నవంబర్ 29 ప్రభాతవార్త

ప్రజలతో మమేకమై సేవ లందించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకు రావాలని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి సూచించారు. ఏఆర్ నుంచి సివిల్ కన్వర్షన్ అయిన ఏడుగురు కానిస్టేబుళ్లు జిల్లా ఎస్పీని మంగళవారం కలిశారు. ఎస్పీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్‌లు పాల్గొన్నారు.

ఎస్పీకి కృతజ్ఞతలు తెలుపుతున్న కానిస్టేబుళ్లు

పూర్ణకుంభంతో ఉపకులపతికి సన్మానం
- ఎస్కేయూ టీచింగ్ విభాగం ఆధ్వర్యంలోనిర్వహణ

ఎస్కేయూ, నవంబర్ 29 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొ.రామకృష్ణారెడ్డికి టీచింగ్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఎస్కేయూ ముఖద్వారం నుంచి పూర్ణ కుంభంతో ఆహ్వానించారు. ఎస్కేయూ వైస్ ఛాన్స్‌లర్ పదవి బాధ్యతలు స్వీకరించి మూడవ సంవత్సరంలోకి అడుగిడిన సంద ర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాలిమర్ సైన్స్ విభాగంలో ఘనంగా సాన్మనించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఎస్కేయూ టీచింగ్ సిబ్బంది

జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ మురళీధర్

ఎస్కేయూ, నవంబర్ 29 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ బయోటెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ మురళీధర్ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఎస్కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి నుంచి ఆర్డర్స్ అందుకున్నారు.

రామకృష్ణారెడ్డి నుంచి ఆర్డర్స్ అందుకుంటున్న మురళీధర్

అడల్ట్ ఎడ్యుకేషన్ విభాగం పరిశీలించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బాలసుబ్రహ్మణ్యం

ఎస్కేయూ, నవంబర్ 29 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ అడల్ట్ ఎడ్యుకేషన్ విభాగం లా విభాగాలను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బాలసుబ్రహ్మణ్యం పరిశీలించారు. ఈ సందర్భంగా అడల్ట్ ఎడ్యుకేషన్ విభాగంలో పరీక్షలలో పరిశీలించారు. హాజరు పట్టికలను పరిశీలించారు. ప్రిన్సిపాల్ వెంట లా విభాగం అసిస్టెంట్‌ప్రొఫెసర్ శ్రీరాములు, టీచింగ్ అసిస్టెంట్ వాసుదేవమయ్య పాల్గొన్నారు.

రాయలసీమ అభివృద్ధి హక్కుల రక్షణ కోసం రాయలసీమ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం

అనంతపురం అర్బన్, నవంబర్ 29 ప్రభాతవార్త

తిరుపతిలో జరగుతున్న రాయలసీమ అభివృద్ధి హక్కుల రక్షణ కోసం రాయలసీమ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ప్రసంగిస్తున్న తేదేపా పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ అనంతపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వైకుం ఠంప్రభాకర్‌చౌదరి, ఉరవకొండ శాసనసభ్యులు పిఎసి చైర్మన్ అధికార పార్టీ ఆగడాలను అసెంబ్లీలో అనునిత్యం ఎండగడుతున్న పయ్యా వుల కేశవ్, మడకశిర మాజీ శాసనసభ్యులు ఈ రన్న, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తలారి ఆదినారాయణ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరస నాయుడు, అనంతపురం జిల్లా టిఎన్ టియుసి అధ్యక్షులు మేకల వెంకటేషులు తదితర నాయకులు హాజరయ్యారు.

సమావేశంలో టీడీపీ నేతలు

ఇంజినీరింగ్ పరీక్షలను పరిశీలించిన విసి

ఎస్కేయూ, నవంబర్ 29 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ విభాగంలో బిటెక్ సెమిస్టర్ పరీక్షలను ఉపకులపతి ప్రొఫెసర్ రామ కృష్ణారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర పాల్గొన్నారు. అనంతరం నూతనంగా రెండున్నర కోట్లతో నిర్మిస్తున్న ల్యాబ్ నిర్మాణాలను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి వెంటనే వాటిని పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.


సమావేశంలో టీడీపీ నేతలు

ఉద్యోగులకు బొత్స సత్యనారాయణ క్షమాపణ చెప్పాలి
- పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు

అనంతపురం, నవంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

విద్యాశాఖ మంత్రి నోరు పారేసుకుంటున్నారు.. నోరు అదుపులో పెట్టుకుని పని చేయండని, ఉద్యోగులు మీ మాదిరిగా ముఖ్యమంత్రికి బానిసలు కాదని, ఉద్యోగుల పట్ల చులకన భావం తగదని రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు, మేధావులు మీకు భానిసలు కాదని మీ కాళ్లు పట్టుకుని ప్రాదేయపడటానికి ఉద్యోగులు లేకుండా ఒక గంట కూడా మీరు పాలన చేయలేరని తెలుసుకోవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు పేర్కొన్నారు.

పోతుల నాగరాజు

నేడు జగనన్న విద్యా దీవెన మంజూరు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల పేద విద్యార్థుల ఉన్నతి విద్యాభ్యాసానికి జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకములు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిందని సాంఘీక సంక్షేమ శాఖ అనంతపురం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ వై.విశ్వమోహన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిచే 2021-22 విద్యా సంవత్సరమునకు సంబంధించి అర్హులైన విద్యార్థులకు చివరి త్రైమాసికమునకు సంబంధించి కళాశాల ఫీజును తల్లుల బ్యాంకు ఖాతాలకు నేరుగా చెల్లింపు కార్యక్రమం ఈ నెల 30న ఉదయం 11:00 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం అన్నమయ్య జిల్లా, మదనపల్లెలో బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రజలు,ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారు లు, సమస్త మీడియా వర్గం సమక్షంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

జిల్లా ఉత్తమ యువజన సంఘం అవార్డు కొరకు దరఖాస్

ప్రజల గుండెల్లో జగనన్న ఉన్నాడు

- రాబోవు ఎన్నికలలో వైసిపిదే విజయం - ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

తనకల్లు, నవంబర్ 29, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం -3 పరిధిలోని వంకపల్లి, దేగానివారిపల్లి, చిన్నకడపలవాండ్లపల్లి, కుంటమరవ, పెద్ద కడపలవాండ్లపల్లి గ్రామాలనందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజలకు పూలమాలలో, మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ ప్రజల గుండెల్లో జగనన్న ఉన్నాడు, రాబోవు ఎన్నికల్లో విజయం మనదేన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. సత్వరమే పరిష్కారం కాని సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరించే విధంగా ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన కొన్ని సమస్యలు పొజీషన్ సర్టిఫికెట్స్ ఇప్ ించాలని ఎమ్మెల్యేను కోరగా సంబంధిత విఆర్ఓతో మాట్లాడి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పొజీషన్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని ఆదేశించారు. సిమెంట్ రోడ్లు వేయించాలని ఎమ్మెల్యేను కోరగా సంబంధిత ఇంజనీర్‌తో మాట్లాడి ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న తన సుధీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకొని ప్రజల అవసరాల నిమిత్తం వారికి ఏమీ అవసరమో వాటిని మ్యానిఫెస్టోలో పొందుపరిచి, పొందుపరిచిన ప్రతి అంశాన్ని తూచా తప్పకుండా అమలుపరుస్తూ ఉన్నార న్నారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థలు తీసుకొచ్చి వాలంటీర్‌ల ద్వారా ప్రభు త్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్దిదారుని ఇంటికి చేరవేస్తున్నారన్నారు. ఎటువంటి వివక్షత లేకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నారన్నారు. గత ంలో చంద్ర బాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుఉ జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి ఏ విధంగా ప్రజలు దోచుకున్నా రో ప్రతి ఒక్కరికి తెలుసన్నా రు. జగన్ మోహన్‌రెడ్డి ప్రజ ల కోసం అనేక సంక్షేమ పథ కాలను తీసుకువస్తే వాటి ని చూపి ఓర్వలేని తెలు గుదే శం పార్టీ నాయకులు బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నా రన్నారు. వీటన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని చంద్ర బాబు నా యుడుకు ప్రజలు బుద్ధి చెప్పే సమయం వస్తుందని తప్ప కుండా ప్రజలు బుద్ధిచెబు తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కౌసల్య, మార్కెట్ యార్డ్ చైర్మెన్ ఈశ్వర్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, హేమంత్ కుమార్‌నాయుడు, మండల కన్వీ నర్ మదు సూధన్‌రెడ్డి, ఎంపిడిఓ నరసింహులు, తహసిల్దార్ మదు నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, ఈఓఆర్‌డి ఆనందయ్య, వెలుగు ఏపియం వెంకట నారాయణ, ఎస్సై రాంభూపాల్ యాదవ్, ఆరోగ్య అధికా రి వెంకట రమణ, సర్పంచ్ సరస్వతి, ఎంపిటిసి హేమావతి, ఎంపిటిసిలు శ్రీనివాసులు, ప్రభాకర్‌రెడ్డి, హిమదర్‌రెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, మొబ్బు అశోక వర్ధన్‌రెడ్డి, కొండా మల్లికార్జున, సర్పం చ్‌లు నాగేంద్రబాబు, సదుము సర్పం చ్ చిన్నపరెడ్డి, తొట్లపల్లి సర్పంచ్ సురేష్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రామ్ దేశాయ్, డీలర్ నరసిం హులు, రామానుజన్‌రెడ్డి, శివరా మిరెడ్డి, రాజారెడ్డి, తిమ్మారెడ్డి, రామకృష్ణ, బిఎస్ నిజాం, మీసేవ రాజశేఖర్, ఉమా మహేశ్వర్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి, సూర్యనారాయ ణరెడ్డి, మాధవరెడ్డి, మైనార్టీ నాయకులు బాబాఫక్రుద్దీన్, రహంతుల్లా, మహేశ్వ ర్‌రెడ్డి, నరసిం హారెడ్డి, తిమయ్య, నారాయణస్వామి, రామ్మోహ న్‌రెడ్డి, మండల అధికా రులు, సోషల్‌మీడియా సోదరులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు ఎమ్మెల్యే జన్మదినోత్సవం.. పామిడి ప్లెక్సీల మయం

- రాబోయేది వైసీపీ ప్రభుత్వమే - వైవీఆర్ ఉన్నత పదవులను అధిరోహించాలి

- గుంతకల్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి భారీగా తరలిన వైసీపీ శ్రేణులు

పామిడి, నవంబర్ 29 ప్రభాతవార్త

గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయనకు శుభాకాంక్షలను తెలియజేస్తూ మండ లానికి చెందిన వైసీపీ నాయకులు పోటాపోటీగా ప్లెక్సీలను వేయటంతో పామిడి పట్టణం ప్లెక్సీల మయమైంది. ఎమ్మెల్యే వై.వెంకట్రామి రెడ్డి రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలంటూ ఆయనకు జన్మదినోత్సవ శుభాకాంక్షలను తెలియజేస్తేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైసీపీ శ్రేణులు మంగళవారం భారీగా గుంత కల్లు ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయానికి తరలివెళ్ళాలరు. రాబోయేది వైసీపీ ప్రభు త్వమే అని గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర ము ఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి తిరిగి బాధ్యతలు చేపట్టడం ఖాయ మని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, ఆపార్టీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారా యణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, మైనా ర్టీసెల్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బిబిఎస్ ఆసిఫ్, గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డిని వందలాది కార్యలకర్తల మధ్య పెమ్మక చెన్నకేశవరెడ్డి గజమాలతో సత్కరించగా పాళ్యం నారాయణరెడ్డి, లావనూరు మధు సూదన్‌రెడ్డి, బిబిఎస్ ఆసిఫ్ ఆయన చేత జన్మదిన కేక్‌ను కట్ చేయించారు. ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డికి పామిడి మండలంతో ప్రత్యేకమైన అనుబంధం ఉన్నదని ఇక్కడి వారంతా ఎలాంటి సమస్యను తీసుకెళ్ళినా ఆయన తక్షణం స్పందించి పరిష్కరించటం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వ పథకాల ద్వార ప్రజలంతా సుబి క్షంగా ఉన్నార న్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి నియోజకవర్గాన్ని అభి వృద్ధి చేస్తూనే ప్రజాభ్యున్నతికి పాటుపడు తున్నారని ఈనేపద్యంలో పామిడి అభివృద్ధి ప్రత్యేక నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారని త్వర లోనే పట్టణ రూపురేఖలను మార్చబోతున్నారని తెలియజేశారు. పార్టీ అభివృ ద్ధికి కార్యకర్తల సంక్షేమానికి అహర్నిశలు శ్రమి స్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డికి దేవుడు ఆయురారోగ్యాలను ప్రసాదిం చాలని దేవుణ్ణి మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు జానకిరామిరెడ్డి, బిబిఎస్ రుక్కాన్, జోజోడే కుమార్, చుక్కలూరు రామకృ ష్ణారెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, పి.కొండిపురం సునీల్‌రెడ్డి, చుక్కలూరు దిలీప్‌రెడ్డి, రవ ణారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, కొడవండ్ల రామాంజ నేయులు, ఆర్.సి. వెం కట్రామిరెడ్డి, తవిశెల కృష్ణారెడ్డి, మునగల రంగనాయకులు, బొల్లు వెంకట్రామిరెడ్డి, నక్కా ఓబుళేసు, రామచంద్ర, రెక్కల చంద్రశేఖర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వైవీఆర్‌ను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే వైవీఆర్ చేత కేక్‌ను కట్ చేయిస్తున్న దృశ్యం

కాలవ పల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

బెలుగుప్ప, నవంబర్ 29 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని కాలవ పల్లి గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కాలవ పల్లి సర్పంచు ఎండి పెద్దన్న అధ్యక్షత వహించి, ఎంపిపి పెద్దన్న గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని, వైఎస్ఆర్ క్లీనిక్‌ను ప్రారంభించారు. అనంతరం విశ్వేశ్వ ర్‌రెడ్డి ఆ గ్రామ ప్రజలు పూలమాలలతో సత కరించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలియజేశారు. వారికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకుని, వాటిని పరిష్కరించాలని మండల అధికారులకు తెలియజేశారు. కాలువ పల్లి గ్రామానికి అభివృద్ధిలో ముందుకెళ్తోందని ఆ గ్రామ సర్పంచుపెద్దన్న తెలిపారు. అందులో భాగంగా భారీగా వైఎస్ఆర్ కార్యకర్తలు, నాయకులు కాలవ పల్లిలోని ప్రతి ఇంటికి వెళ్లి నవరత్నాల పథకాలను అందజేస్తున్నారు కాబ ట్టి రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపికి ఓటు వేయాలని వారికి తెలియజేశారు. అనంత రం త్వరలో చెరువులకు కూడా నీరందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, మధు సూధన్‌రెడ్డి, మల్లారెడ్డి, మోహన్, ధను ంజయ, లక్ష్మా నాయక్, వన్నూరు స్వామి, భీమిండ్డి, వెంకటేషులు, మల్లారెడ్డి, తిమ్మప్ప, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్‌నాగిరెడ్డి, ఎంపి టిసి రామాం జినమ్మ, మండలంలో పనిచేసే ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పథకాలను గురించి తెలి యజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

గ్రామాభివృద్ధే.. దేశాభివృద్ధి - గడపగడపలో ధర్మవరం ఎమ్మెల్యే

తాడిమర్రి, నవంబర్ 29 ప్రభాతవార్త

అన్ని రంగాల్లో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర అభివృద్ధి, దేశాభివృద్ధి జరుగుతుందని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం తాడిమర్రి మండలం చిల్లవారిపల్లి గ్రామంలో ఆయన అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 40లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, 20 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాల యాన్ని జడ్పి చైర్మన్ బోయ గిరిజ మ్మతోపాటు ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. రైతు భరోసా కేంద్రాల వల్ల మండల కేంద్రానికి వెళ్ళాల్సిన అవసరం లేకుండానే రైతులు తమకు కావాల్సిన సమాచారాన్ని ఇక్కడి నుంచే పొంద వచ్చని అలాగే, ప్రజా అవసరాల దృష్ట్యా ప్రతి పంచాయితీ కేంద్రంలోనూ సచివాలయాలు ఏర్పాటు చేశామని, వాటి ద్వారా తమ సమస్యలను పరిష్కరించు కోవచ్చని ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిని పొంద వచ్చన్నారు. గతంలో ప్రతి చిన్న పనికి 10-20 కిలోమీటర్లు నడిచి వెళ్లి తమ సమస్యల పరిష్కారం కాక అనేక వ్యయాలు మండల కేంద్రం చుట్టూ తిరిగే వారన్నారు. ఇది గమనించిరన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిగ్రామీణ ప్రాంతాల్లోనే ఈ సదుపాయాలను కల్పించారన్నారు. తద్వారా తరచూ మండల కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని, సమయం ఆదాయ అవుతుందని తెలిపారు. గ్రామంలోని అన్ని వీధుల్లో ఎమ్మెల్యేతోపాటు జడ్పి చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజల నుంచి వినతిపత్రాలను తీసుకుని అక్కడికక్కడే 80 శాతం వరకు పరిష కరించారు. ఆర్థిక పరమైన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో వీధుల్లో సిమెంట్ రోడ్లు నిర్మించాలని, పాఠశాలల వద్ద తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని, గ్రామాల్లో సెల్‌ఫోన్లకు టవర్లు అందడం లేదని దీంతో తాము మిద్దెలపైకి ఎక్కి ఎత్తైన ప్రదేశాలలో ఫోన్లు మాట్లాడాల్సి వస్తోందని, యూ ట్యూబ్, వాట్సాప్ తదితర సెల్ ఫోన్ సదుపాయాలను కల్పించాలని, ఇందుకు సమీపంలో సెల్ ఫోన్ టవర్లు నిర్మించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, ఎండిఓ విజయలక్ష్మి, వైకాపా నాయకులు గుర్రం శ్రీనివాసరెడ్డి, తాడిమ ర్రి మండల వైకాపా నాయకులు చిల్లవారిపల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు. తాడిమర్రి ఎస్ఐ డి.లక్ష్మినారాయణ బంధోబస్తు నిర్వహించారు.

రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

మహిళ సమస్యలను వింటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

గుత్తిఫోర్టు రైల్వేస్టేషన్‌ను ప్రారంభించిన జిఎం

- రైళ్ల నిలుపుదలకై విన్నవించిన వైకాపా

గుత్తి, నవంబర్ 29 ప్రభాతవార్త

గుత్తి రైల్వే జంక్షన్ సమీపంలో నూతనంగా 45 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన గుత్తిఫోర్టు రైల్వేస్టేషన్‌ను మంగళవారం దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజర్ అజయ్‌కుమార్‌జైన్ గుంతకల్లు డిఆర్ఎం వెంకటరమణారెడ్డితో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా 3 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని, లక్షలాది రూపాయల అంచనాతో సోలార్ పంపు ను ఆయన రిమోట్ విధానం ద్వారా ప్రారంభించారు. అనంతరం నూతన రైల్వేస్టేషన్ పనుల్లో భాగంగా 3.7 కిలోమీటర్లమేర ఏర్పటు చేసిన రైల్వే బ్రాడ్‌గేజ్ నమూనాను జిఎం పరిశీలించారు. పలు రైళ్లను గుత్తి రైల్వస్టేషన్‌లో నిలపాలని కోరుతూ మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ ఆధ్వర్యంలో వైకాపా నేతలు జిఎంకు వినతిపత్రం అందచేశారు. బెంగుళూరు నుండి ఢిల్లీ వెళ్లే 12627, 12628 రైళ్లతో పాటు కుర్లా నుండి కోయంబత్తూరు వెళ్లే 11013, 11014 రైళ్లను స్థానిక స్టేషన్‌లో నిలుపుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైళ్ల మళ్లింపు కారణంగా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు జిఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ కన్వీనర్ హుసేనీపీరా, కౌన్సిలర్లు నజీర్, ధనలక్ష్మి, వరదరాజులు, అరవింద్, జిల్లా నాయకులు గురుప్రసాద్‌యాదవ్, కొనకొండ్ల సూరి, సుధాకర్, జీపు రమణ, జెవివి కార్యదర్శి వెంకటరామిరెడ్డి, రంగస్వామి, నిర్మలారెడ్డి, మర్తాడ్ అన్సర్, గుత్తికోట సంరక్షణ సమితి కన్వీనర్ విజయ భాస్కరచౌదరి, సిపిఐ నేత సూర్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే మ్యాప్‌ను జిఎం పరిశీలిస్తున్న దృశ్యం

జిఎంకు వైకాపా నేతలు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

ఇచ్చిన హామీలను నెరవేర్చిన సీయం జగనన్న

- అభివృద్ధి సంక్షేమ లక్ష్య సాధనలో అలుపెరగని పోరాటం - ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజలు మెచ్చిన పాలన అందించిన సీయం సంక్షేమాలు మళ్లీ పొందాలంటే సీయంగా జగనన్నను గెలిపించాలని ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గం, నవంబర్ 29 ప్రభాతవార్త)

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ఇచ్చిన మాటకు కట్టుబడి నవరత్నాలు ద్వారా ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలు కుల, మత రాజకీయ పార్టీలకు అతీతంగా అవినీతి రహితంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలును అలుపెరుగని యోధుడిగా అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమం త్రివై ఎస్ జగన్‌మో హన్‌రెడ్డికే దక్కుతుందని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. రాయదుర్గం పట్టణంలోని 16వ సచి వాల యం 29వ వార్డు మార్కండేయ స్వామి గుడి నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచం ద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. గత మూడేళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల బుక్ లెట్లను రాయదుర్గం పట్టణం లోని 16వ సచివాలయ పరిధిలోని ప్రజలకు గడపగడపకు వెళ్లి విప్ అందజే శారు. సీయం జగనన్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చి ప్రజా సంక్షేమానికి పె ద్ద పీట వేశారన్నారు. మహా త్మాగాంధీ కలల సహకారం చేసేందుకు సచివాలయ వ్యవ స్థ వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రతి గడపలో సమస్య లను గురించి వాటిని పరిష్క రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందన్నారు. సీయం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోనే రాష్ట్రంలో ప్రజలు సుభిక్షింగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పోరాళ్ళ శిల్ప, వైస్ చైర్మన్ శ్రీనివాసయాదవ్, వలి బాసా, వార్డు సభ్యులు కోఆప్సన్ మెంబర్లు వార్డు ఇంచార్జీలు పాల్గొన్నారు.

సంక్షేమ బుక్‌లెట్లును అందిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రోత ప్రభుత్వం.. అసత్య రాతలు

- అబాండాలు మోపితే వాస్తవాలు కాలేవు..- అక్రమార్జన అని నిరూపిస్తే మీకే రాసిస్తాం - అభద్రత భావంతో ఎమ్మెల్యే అనంతకు ఓటమి భయం - అబద్ధపు కథనాలపై జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఘాటైన వ్యాఖ్యలు

అనంతపురం అర్బన్, నవంబర్ 29 ప్రభాతవార్త

ప్రజా వ్యతిరేకతను తాళలేని ఈ రోత ప్రభుత్వం నీలి మీడియాను అడ్డుపెట్టుకుని అసత్య రాతలు, కథనాలను వండి వార్చుతోంది. అబాండాలు మోపితే అవి వాస్తవాలు కాలేవు. తమది అక్రమార్జన, ఆక్రమణ అని నిరూపిస్తే మీకే రాసిస్తామంటూ జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని సప్తగిరి సర్కిల్‌లో ఉన్న తమ భవనంలో రోడ్డు విస్తరణలో పోతుందని.. రోడ్డు విస్తరణకు అడ్డుపడుతూన్నమని అవాస్తవ కథనాలు ప్రచురితం చేయడం పట్ల ఆయన ఖబడ్దార్ నీలి మీడియా అంటూ అల్టిమేట్ ఇచ్చారు. 1954లో తమ పెద్దలు స్థలాన్ని కొనుగోలు చేశారని, అన్ని హక్కులు తమకు కలిగి ఉన్నాయన్నారు. రాజకీయ అభద్రత భృావంతో ఇప్పటికే ఓటమి భయం పట్టుకున్న స్తానిక ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి ప్రోద్భలంతోనే ఇలాంటి అవాస్తవ కథనాలు ప్రసారం చేస్తున్నారన్నారు. నగర మేయర్ వసీంకి సంబంధించి నీమా ఆప్టికల్స్ షాపు పూర్తిగా రోడ్డు వైండింగ్‌లోపోతుందని, ఇందుకు ఆయన సంపూర్ణ సహకారం అందిస్తున్నారని నీలి మీడియా పేర్కొందన్నారు. ఆయన షాపు మసీదుకు చెందిన అద్దె దుకాణం. కమది సొంత భవనం, అలాంటిది మేయర్ వసీం అభినవ కల్లూరు సుబ్బారావుగా నీలి మీడియా పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హయాంలో అనంత నగరంలో జరిగిన అవినీతి అక్రమాలను క్షేత్రస్థాయిలో ఎండగడతామన్నారు. మరొక సారి ఇలాంటి అవాస్తవమైన ఆరోపణలు చేసిన, నీలి మీడియా ద్వారా అబాం డాలు వేసినా చట్టబద్ధమైన చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. వైసీపీ ఉడత ఊపులకు బెదిరేది లేదంటూ టిసి వరుణ్ పునరుద్ఘాటించారు.

మీడియాతో మాట్లాడుతున్న టిసి వరుణ్

ఎస్కేయూ విసికి ఘన సన్మాన సభ

ఎస్కేయూ, నవంబర్ 29 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డికి టీచింగ్, టీచింగ్ అసిస్టెంట్లు సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా టీచింగ్‌ఫ్యాకల్టీ మాట్లాడుతూ.. విసి పదువు, మానవత్వం, సమానత్వం, బాధ్యతగల వ్యక్తి అని పేర్కొన్నారు. అలాగే ఆసుపత్రి వసతులను 24/7చేశారని, అలాగే ఐదు కోట్లతో ఇండోర్ స్టేడియం కట్టిస్తున్నారని, డబుల్ రోడ్డు వేయడానికి నిధులు సమకూర్చారని, ఇంత వరకు జరపని యూనివర్సిటీ ఫౌండేషణ్ డేని మొట్టమొదటి సారిగా నిర్వహించారని, అన్యక్రాంతమైన యూనివర్సిటీ భూమిని తిరిగి రాబట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎ.మల్లికార్జు నరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.వి.లక్ష్మయ్య, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్ జీవన్‌కుమార్, ఆర్ట్ స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాలసుబ్రహ్మ ణ్యం, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ జి.సోమశేఖర్, టీచింగ్, టీచింగ్‌అసిస్టెంట్స్ పాల్గొన్నారు. అదే విధంగా ఎస్‌కెయు పిఆర్ఓ డాక్టర్ రామగోపాల్ పాల్గొన్నారు.

ఎస్కేయూ ఉపకులపతిని సన్మానిస్తున్న దృశ్యం

కణేకల్లులో గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ కాపు

కణేకల్లు, నవంబర్ 29 ప్రభాతవార్త

పట్టణంలోని 3వ గ్రామ సచివాలయ పరిధిలోని నేసేపేట, ఆర్టిసి బస్టాండ్ సమీపంలోని మంగళవారం చిన్న నాగుల కట్ట ప్రాంతాలలో సర్పంచు డి.నిర్మల, ఎంపిపి సంధ్య, జడ్పిటిసి డి.పద్మావతి, స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంనిర్వహించారు. విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ తక్షణ పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశిస్తూ సంక్షేమ పథకాల బుక్లెట్లను లబ్దిదారులకు అందిస్తూ ముందుకు వెళ్లారు. ఈ సందర్భంగా విప్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందాయని, అర్హులైన ప్రతి ఒక్కరి కీ నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే సంక్షేమ పథకాల లబ్ది అందేలా ప్రభు త్వం పని చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రజాక్‌వలి, ఎంపి డిఓ శ్రీనివాసులు, ఈఓఆర్డి గూడెన్న, పంచాయితీ కార్యదర్శి ప్రసాద్, కోఆప్షన్ సభ్యులు చిన్న సర్మన్, మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ కేశవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పైనేటి తిమ్మప్ప చౌదరి, మాజీ అధ్యక్షులు మారంపల్లి మారెన్న, మాజీ ఎంపిపి రాజగోపాల్‌రెడ్డి, మాజీ జడ్పి టిసి నాగిరెండ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆది సద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, బెనికల్‌ప్రభాకర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో విప్ కాపు

సుప్రీం తీర్పు తెలుగు దేశం నేతలకు చెంప పెట్టు

- ఇకనైనా మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలి - వికేంద్రీకరణపై ఇక ముందడుగే - మూడు రాజధానులు ఏర్పాటు.. మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం - మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతపురం, నవంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాజధానుల ఏర్పాటు అంశంపై సుప్రీం కోర్టు తీర్పు తెలుగు దేశ పార్టీకి చెంప పెట్టు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బెలుగుప్ప మండల కాలువ పల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోపాల్గొన్న ఆయన ప్రెస్ మీట్‌నిర్వహించారు.

వికేంద్రీకరణపై సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. రాజధాని ఎక